# యెహోషువ 17వ అధ్యాయము

## మనష్షీయుల స్వాస్థ్యము.

1 మనష్షే యోసేపు పెద్దకుమారుడు గనుక అతని గోత్రమునకు, అనగా మనష్షే పెద్దకుమారుడును గిలాదు దేశాధిపతియునైన
మాకీరునకు చీట్లవలన వంతు వచ్చెను. అతడు యుద్ధవీరుడైనందున అతనికి గిలాదును బాషానును వచ్చెను. 2మనష్షీయులలో మిగిలిన
వారికి, అనగా అబీయెజెరీయులకును హెలకీయులకును ఇశ్రాయేలీయులకును షెకెమీయులకును హెపెరీయులకును షెమీదీయుల
కును వారి వారి వంశములచొప్పున వంతు వచ్చెను. వారి వంశములనుబట్టి యోసేపుకుమారుడైన మనష్షే యొక్క మగసంతానమది.
3 మనష్షే మునిమనుమడును మాకీరు ఇనుమనుమడును గిలాదు మనుమడును హెపెరు కుమారుడైన సెలోపెహాదుకు కుమార్తెలేగాని
కుమారులు పుట్టలేదు. అతని కుమార్తెల పేరులు మహలా, నోయా హొగ్లా మిల్కా తిర్సా అనునవి. 4 వారు యాజకుడైన ఎలియాజరు
ఎదుటికిని నూను కుమారుడైన యెహోషువ యెదుటికిని ప్రధానుల యెదుటికిని వచ్చి – మా సహోదరుల మధ్య మాకు స్వాస్థ్యమియ్య
వలెనని యెహోవా మోషేకు ఆజ్ఞాపించెనని మనవి చేయగా యెహోషువ యెహోవా సెలవిచ్చినట్టు వారి తండ్రియొక్క సహోదరులమధ్య
వారికి స్వాస్థ్యములిచ్చెను. 5 కాబట్టి యొర్దాను అద్దరినున్న గిలాదు బాషానులుగాక మనష్షీయులకు పదివంతులు హెచ్చుగా వచ్చెను.
6 ఏలయనగా మనష్సీయుల స్త్రీ సంతానము వారి పురుష సంతానమును స్వాస్థ్యములు పొందెను. గిలాదు దేశము తక్కిన మనష్షీయుల
కు స్వాస్థ్యమాయెను.

**Joshua 17 :** ***The lot of Manasseh.*** 17:1 There was also a lot for the tribe of Manasseh; for he *was* the firstborn
of Joseph; *to wit,* for Machir the firstborn of Manasseh, the father of Gilead: because he was a man of war, therefore he had
Gilead and Bashan. 17:2 There was also *a lot* for the rest of the children of Manasseh by their families; for the children of
Abiezer, and for the children of Helek, and for the children of Asriel, and for the children of Shechem, and for the children of
Hepher, and for the children of Shemida: these *were* the male children of Manasseh the son of Joseph by their families. 17:3 But
Zelophehad, the son of Hepher, the son of Gilead, the son of Machir, the son of Manasseh, had no sons, but daughters: and these
*are* the names of his daughters, Mahlah, and Noah, Hoglah, Milcah, and Tirzah. 17:4 And they came near before Eleazar the
priest, and before Joshua the son of Nun, and before the princes, saying, The LORD commanded Moses to give us an inheritance
among our brethren. Therefore according to the commandment of the LORD he gave them an inheritance among the brethren of
their father. 17:5 And there fell ten portions to Manasseh, beside the land of Gilead and Bashan, which *were* on the other side
Jordan; 17:6 Because the daughters of Manasseh had an inheritance among his sons: and the rest of Manasseh's sons had the land
of Gilead.

## మనష్షీయుల సరిహద్దు

7 మనష్షీయుల సరిహద్దు ఆషేరునుండి షెకెమునకు తూర్పుగానున్న మిక్మెతావరకును దక్షిణమున ఏన్తప్పూయ నివాసుల
వైపునకు వ్యాపించెను. 8 తప్పూయదేశము మనష్షీయులదాయెను; అయితే మనష్షీయుల సరిహద్దులోని తప్పూయ ఎఫ్రాయిమీయుల
దాయెను. 9 ఆ సరిహద్దు కానాయేటి దక్షిణ దిక్కున ఆ యేటివరకు వ్యాపించెను. మనష్షీయుల ఊళ్లలో ఆ ఊళ్లు ఎఫ్రాయిమీయులకు
కలిగెను; అయితే మనష్షీయుల సరిహద్దు ఆ యేటికి ఉత్తరముగా సముద్రము వరకు వ్యాపించెను. దక్షిణభూమి ఎఫ్రాయిమీయులకును
ఉత్తరభూమి మనష్షీయులకును కలిగెను. 10 సముద్రము వారి సరిహద్దు; ఉత్తర దిక్కున అది ఆషేరీయుల సరిహద్దుకును, తూర్పుదిక్కున
ఇశ్శాఖారీయుల సరిహద్దుకును నడిచెను. 11 ఇశ్శాఖారీయుల ప్రదేశములోను ఆషేరీయుల ప్రదేశము లోను బేత్షెయాను దాని పురము
లును ఇబ్లెయామును దాని పురములును దోరు నివాసులును దాని పురములును ఏన్దోరు నివాసులును దాని పురములును తానాకు
నివాసులును దాని పురములును మెగిద్దో నివాసులును దాని పురములును, అనగా మూడు కొండల ప్రదేశము మనష్షీయులకు కలిగి
యున్నది. 12 కనానీయులు ఆ దేశములో నివసింపవలెనని గట్టిపట్టు పట్టియుండిరి గనుక మనష్షీయులు ఆ పురములను స్వాధీన
పరచుకొనలేక పోయిరి. 13 ఇశ్రాయేలీయులు బలవంతులైన తరువాత వారు కనానీయులచేత వెట్టిపనులు చేయించుకొనిరి కాని వారి
దేశమును పూర్తిగా స్వాధీన పరచుకొనలేదు.

***The boundaries of Manasseh, The Canaanites not driven out.*** 17:7 And the coast of Manasseh was from Asher
to Michmethah, that *lieth* before Shechem; and the border went along on the right hand unto the inhabitants of En- tappuah. 17:8
*Now* Manasseh had the land of Tappuah: but Tappuah on the border of Manasseh *belonged* to the children of Ephraim; 17:9 And
the coast descended unto the river Kanah, southward of the river: these cities of Ephraim *are* among the cities of Manasseh: the
coast of Manasseh also *was* on the north side of the river, and the outgoings of it were at the sea: 17:10 Southward *it was*
Ephraim's, and northward *it was* Manasseh's, and the sea is his border; and they met together in Asher on the north, and in
Issachar on the east. 17:11 And Manasseh had in Issachar and in Asher Beth-shean and her towns, and Ibleam and her towns, and
the inhabitants of Dor and her towns, and the inhabitants of Endor and her towns, and the inhabitants of Taanach and her towns,

and the inhabitants of Megiddo and her towns, *even* three countries. 17:12 Yet the children of Manasseh could not drive out *the inhabitants of* those cities; but the Canaanites would dwell in that land. 17:13 Yet it came to pass, when the children of Israel were waxen strong, that they put the Canaanites to tribute; but did not utterly drive them out.

## అధిక స్వాస్థ్యమియ్యవలెనని యోసేపు పుత్రులు

14 అప్పుడు యోసేపు పుత్రులు యెహోషువతో – మాకేల ఒక్కచీటితో ఒక్కవంతునే స్వాస్థ్యముగా ఇచ్చితివి? మేము ఒక గొప్ప జనమేగదా? ఇదివరకు యెహోవా మమ్మును దీవించెనని మనవి చేయగా 15 యెహోషువ – మీరు గొప్ప జనము గనుక ఎఫ్రాయిమీయుల యొక్క మన్యము మీకు ఇరుకుగా నున్న యెడల మీరు అడవికి పోయి అక్కడ పెరిజ్జీయుల దేశములోను రెఫాయీయుల దేశములోను మీకు మీరే చెట్లు నరకుకొనుడని వారితో చెప్పెను. 16 అందుకు యోసేపు పుత్రులు – ఆ మన్యము మాకు చాలదు; అదియుగాక పల్లపుచోటున నివసించు కనానీయుల కందరికి, అనగా బేత్షెయానులోని వారికిని దాని పురములలోని వారికిని యెజ్రెయేలు లోయలోని వారికిని ఇనుప రథములున్నవనిరి. 17 అప్పుడు యెహోషువ యోసేపు పుత్రులైన ఎఫ్రాయిమీయులను మనష్షీయులను చూచి – మీరు ఒక విస్తారజనము, మీకు అధిక బలము గలదు, 18 మీకు ఒక్కవంతు చీటియేకాదు; ఆ కొండ మీదే, అది అరణ్యము గనుక మీరు దానిని నరకుడి, అప్పుడు ఆ ప్రదేశము మీదగును; కనానీయులకు ఇనుప రథములుండినను వారు బలవంతులై యుండినను మీరు వారి దేశమును స్వాధీనపరచుకొన గలరనెను.

***Children of Joseph desire a larger portion.*** 17:14 And the children of Joseph spake unto Joshua, saying, Why hast thou given me *but* one lot and one portion to inherit, seeing I *am* a great people, forasmuch as the LORD hath blessed me hitherto? 17:15 And Joshua answered them, If thou *be* a great people, *then* get thee up to the wood *country,* and cut down for thyself there in the land of the Perizzites and of the giants, if mount Ephraim be too narrow for thee. 17:16 And the children of Joseph said, The hill is not enough for us: and all the Canaanites that dwell in the land of the valley have chariots of iron, *both they* who *are* of Beth-shean and her towns, and *they* who *are* of the valley of Jezreel. 17:17 And Joshua spake unto the house of Joseph, *even* to Ephraim and to Manasseh, saying, Thou *art* a great people, and hast great power: thou shalt not have one lot *only:* 17:18 But the mountain shall be thine; for it *is* a wood, and thou shalt cut it down: and the outgoings of it shall be thine: for thou shalt drive out the Canaanites, though they have iron chariots, *and* though they *be* strong.